WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

20-12-2024



## మణుగూరు ఓసి-2లో డంపర్ బోల్తా

- రిటైర్డ్ కానున్న ఆపరేటర్ దుర్మరణం
- గనుల్లో కొరవడుతున్న రక్షణ చర్యలు
- ప్రమాదంపై కార్మిక సంఘాల నాయకులు మండిపాటు

02

మణుగూరు,మహా : సింగరేణిలో ఆధునిక పరిజ్ఞానం పెరుగుతున్నా ఏరియాలోని ఏదో ఒక గనిలో ప్రమాదాలు చోటు చేసుకోవడం కార్మికులను కలవరపెడుతోంది. గనుల్లో పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకుంటున్నామని యాజమాన్యం చెబుతున్నప్పటికీ ఉద్యోగులు చనిపోవడం, తీవ్ర గాయాల పాలవడం ఆందోళన కలిగిస్తోంది.




## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి: కలెక్టర్


జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరం లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

06

# తహసిల్దార్‌లు పట్టు సాధించాలి

## మండలంలోని పలు కార్యాలయాలు ఆకస్మిక తనిఖీ చేయాలి

- ప్రభుత్వ భూములలో ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలి
- సంక్రాంతి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి
- రెవెన్యూ శాఖ పని తీరుపై సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.

### పెండింగ్‌లో 4,400 ధరణి దరఖాస్తులు

సంక్రాంతి లోపల ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 4,400 ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంటే వీటిలో దాదాపు 2400 దరఖాస్తులు ఫిజికల్ ఫైల్ అందని కారణంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని పూర్తి చేసేందుకు సంబంధిత ఫైల్స్ వెంటనే రెవిన్యూ డివిజన్ అధికారి,అదనపు కలెక్టర్, కలెక్టర్ కార్యాల యాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు.

02





## చెట్టు నరికిన యజమానులపై జరిమానా

- చెట్లను నరికితే కఠిన చర్యలు
- మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య

పర్యావరణ పరిరక్షణ చర్యలలో భాగంగా, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ 49లో చెట్టు నరికిన యజమానిపై మున్సిపల్ అధికారులు రూ.10,000 జరిమానా విధించారు. 12వ డివిజన్ పర్ణశాల ఆపోజిట్ ప్రాంతంలో ఐదేళ్లుగా ఉన్న పోగడ చెట్టును తొలగించిన శ్రీ భవాని ప్లైవుడ్ , హార్డ్వేర్ దుకాణానికి మున్సిపల్ అధికారులు రూ.5000 జరిమానా విధించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# తహసిల్దార్‌లు పట్టు సాధించాలి

## రెవెన్యూ శాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, డిసెంబర్ 19:మహా:** మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి లోపల ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో 4,400 ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంటే వీటిలో దాదాపు 2400 దరఖాస్తులు ఫిజికల్ ఫైల్ అందని కారణంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని పూర్తి చేసేందుకు సంబంధిత ఫైల్స్ వెంటనే రెవిన్యూ డివిజన్ అధికారి,అదనపు కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు ఎటువంటి వ్యూహం పాటించాలో ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి తహసిల్దార్ తన దగ్గర ఉన్న పెండింగ్ దరఖాస్తులు ఎలా పరిష్కరించాలో ప్రణాళికను రెవెన్యూ డివిజన్ అధికారికి సమర్పించాలని, సంక్రాంతి వరకు ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పరిష్కారం అవ్వాలని అన్నారు. 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులను డిసెంబర్ నెలలో, 10ఎకరాల వరకు ఉన్న ఆర్.ఎస్ఆర్ దరఖాస్తులు సంక్రాంతి వరకు పరిష్కరించాలని, 10 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న దరఖాస్తులను సంక్రాంతి తర్వాత ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పరిష్కరిద్దామని కలెక్టర్ తెలిపారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమానికి స్పందన రావడం లేదని, మండల స్థాయి సమస్యలకు జిల్లా వరకు దరఖాస్తుదారులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ లపై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రజావాణికి వచ్చే దరఖాస్తుల డిస్పోజల్ లో క్వాలిటీ పెంచాలని, మండల ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం పెంచాలని అన్నారు. మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని అన్నారు. మండల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ తనిఖీ చేస్తూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేయాలని అన్నారు.ఎ రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శనలో బియ్యం నాణ్యత, ఆహార సామాగ్రి భద్ర పరిచే స్టోర్ రూమ్ ను తప్పనిసరిగా పరిశీలించాలని, దుప్పట్లు ఉన్నాయా, దోమల నుంచి రక్షణకు తీసుకుంటున్న చర్యలు చేపట్టాలని, చిన్న, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం ఎంత భూమి పంపిణీ చేసింది, సంబంధిత లబ్దిదారుల దగ్గర ఇప్పుడు ఎంత ఉంది వంటి వివరాలను సేకరించాలని అన్నారు. ప్రభుత్వ భూ ఆక్రమణదారులలో తక్కువ భూమి ఆక్రమించిన పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరైనా ఉంటే వారి ఆర్థిక స్థితిగతులను నివేదికలో పొందుపర్చాలని అన్నారు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ప్రైమ్ ల్యాండ్స్ కు వెంటనే ఫెన్సింగ్ వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.**

**ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి ప్రధాన కార్యాలయం నుండి మనకు వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలియ జేయాలని, తీసుకున్న చర్యలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకే రకమైన దరఖాస్తుతో ప్రజలు పలు మార్లు కార్యాలయానికి వచ్చే అవకాశం ఉండవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.**

### మణుగూరు ఓసీ-2లో

# డంపర్ బోల్తా

- రిటైర్డ్ కానున్న ఆపరేటర్ దుర్మరణం
- గనుల్లో కొరవడుతున్న రక్షణ చర్యలు
- ప్రమాదంపై కార్మిక సంఘాల నాయకులు మండిపాటు

**మణుగూరు, మహా :** సింగరేణిలో ఆధునిక పరిజ్ఞానం పెరుగుతున్నా ఏరియాలోని ఏదో ఒక గనిలో ప్రమాదాలు చోటు చేసుకోవడం కార్మికులను కలవరపెడుతోంది. గనుల్లో పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకుంటున్నామని యాజమాన్యం చెబుతున్న ప్పటికీ ఉద్యోగులు చనిపోవడం, తీవ్ర గాయాల పాలవడం ఆందోళన కలిగిస్తోంది. వస్త్రధారణ, టోపి, బూట్లు వీటిపై తప్ప కీలకమైన రక్షణ విషయాలపై దృష్టి సారించడం లేదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు ఏరియాలోని ఓసీ-2 గనిలో జరిగిన ప్రమాదంలో డంపర్ పల్టీకొట్టి కార్మికుడు దుర్మరణం చెందిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. తోటి కార్మికుకులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఓసీ-2లో డంపర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న మూల్ చంద్ (60) నంబరు 10795 గల 100 టన్. డంపర్ ఆపరేట్ గా పని చేస్తున్నాడు. అందులో భాగంగా భగీరథ డంప్ యార్డ్ వద్దకు మట్టి తీసుకు వెళ్లి అన్లోడ్ చేస్తుండగా.. జారిపోయి ఒక్కసారిగా పల్టీ కొట్టి సుమారు 60 మీటర్ల దిగువన ఉన్న డంప్ యార్డ్ వెనుకవైపు పడింది. ఈ ఘటనలో డంపర్ అద్దాలు పగిలిపోయి ఆపరేటర్ ముందు భాగం నుంచి బయటికి రాగా తలకు బలమైన రాయి తగిలి తీవ్ర గాయమైందని తెలుస్తోంది. గుర్తించిన అధికారులు కార్మికుడిని అంబులెన్స్ ద్వారా ఏరియా ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఏడాదిన్నర క్రితం కొత్తగూడెం నుంచి డిప్యూటేషన్పై మణుగూరు వచ్చిన మృతుడు రోజూ మరో ఏడు నెలల్లో రిటైర్ కానున్నారు. కార్మికుడికి ఇద్దరు మగ, ఇద్దరు ఆడపిల్లలు భార్య ఉన్నట్లు తెలిపారు.



## డిప్యూటీ సీఈఓగా కె. నాగపద్మజ బాధ్యతల స్వీకరణ

**ఖమ్మం, డిసెంబర్ 19, మహా:** ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ సీఈఓగా కె. నాగపద్మజ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన నాగపద్మజ, తన పదవీ కాలంలో జిల్లాలో గ్రామీణాభివృద్ధి, ప్రజాపరిషత్ పనితీరును మెరుగుపరచేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రగతి కార్యాచరణపై సూచనలు అందించారు. పదవీ బాధ్యతల స్వీకరణ ఇతర జిల్లా అధికారులు, ప్రజాపరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తా: కేఏ పాల్

**మణుగూరు, డిసెంబర్ 19, మహా:** మణుగూరు మండల పరిధిలోని పగిడేరు గ్రామపంచాయతీలో ప్రజాశాం తి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్ గురువారం పర్యటించారు. జిల్లా కోఆర్డినేటర్ కర్నే లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరఫున తమ అభ్యర్థులను నిలబెట్టేం దుకు గ్రామాలను సందర్శించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే పగిడేరు గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని, ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలోని తమ సర్పంచ్ అభ్యర్థిని గ్రామస్తులు గెలిపించాలని కోరారు. పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గెలుపొందిన 100 రోజుల్లోనే తన సొంత పెట్టుబడితో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు.

Follow: @ANNTELUGU
20-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# తెలుగు రాష్ట్రాల్లో పని సంక్షోభం!

## ప్రధాన సమస్యగా మారుతున్న పరిణామాలు

- ప్రతి పనికి ఇతర రాష్ట్రాలపైనే ఆధారం
- తెలుగు రాష్ట్రాలను ఆక్రమించిన ఇతర వ్యాపారులు
- గ్రానైట్, టెక్స్ టైల్, ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రానిక్ రంగాలలో వారిదే పైచేయి
- రాష్ట్ర రాజకీయాలను శాసించేదిశగా అడుగులు

తెలుగు రాష్ట్రాల్లో పని సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పని చేసే వారి కొరత ప్రస్తుతం దారుణ స్థితికి చేరుకుంటుంది. పలు కీలక రంగాల్లో స్థానికుల స్థానాన్ని ఇతర రాష్ట్రాల కార్మికులు ఆక్రమిస్తున్న విషయం ఆందోళన కలిగిస్తుంది. నిపుణులు చెబుతున్నదాని ప్రకారం, ఈ పరిణామం రానున్న సంవత్సరాల్లో తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

ఖమ్మం, మహా

### ఇతర రాష్ట్రాల కార్మికుల ఆధిపత్యం

తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాలను బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ వంటి రాష్ట్రాల ప్రజలు ఆక్రమించారు. బీహార్ కూలీలు ఇటుక బట్టీలు, పత్తి ఏరే పనులలో రాణిస్తున్నారు. ఒడిశా కూలీలు వంట, కూలీ పనులలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. రాజస్థాన్ వారు టీ స్టాల్స్, సానిటరీ షాపుల నిర్వహణలో కీలకంగా మారారు. ఉత్తరప్రదేశ్ కూలీలు ఇంటి అలంకరణలు, పెయింటింగ్, టైల్స్ పనులలో అధిపత్యం సాధించారు. కేరళకు చెందిన వారు విద్యా రంగంలో ఇంగ్లీష్ బోధనలో తమ ప్రతిభ చూపిస్తున్నారు. ఈ ఇతర రాష్ట్రాల కార్మికులు తీసుకునే కష్టాలు, పట్టుదల, నైపుణ్యాల కారణంగా వారు అన్ని రంగాలలో ప్రాధాన్యత పొందారు. ఇది తెలుగు ప్రజల జీవనశైలిని నేరుగా ప్రభావితం చేస్తోంది.

### స్థానికుల వెనుకబడతం

తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ప్రజలు తమ సంప్రదాయ వృత్తులను వదిలేసి, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఇది కేవలం ఆర్థికంగా కాకుండా, పని సంస్కృతిలో కూడా దిగజారుదలకు దారితీస్తోంది. ప్రత్యేకంగా యువత తమ వృత్తులపై శ్రద్ధ చూపకపోవడం, ఉచిత పథకాల ప్రభావంతో పనికి దూరంగా ఉండటం ప్రధాన సమస్యగా మారింది. ఉచిత పథకాలతో పాటు, ఉత్సాహం లేకపోవడం, సరైన శిక్షణ అందకపోవడం కూడా సమస్యను మరింత పెంచుతున్నాయి.

### ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

ఇతర రాష్ట్రాల కూలీలు పెద్ద సంఖ్యలో పనులు చేపట్టడం వల్ల, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది. వారు సంపాదించిన డబ్బును తమ స్వస్థలాలకు తరలించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలో సరిపడినంత వృద్ధి ఉండడం లేదు.ఇకపై తెలుగు ప్రజలు వృత్తులపై శ్రద్ధ పెట్టకపోతే, ఇది పెద్ద ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యువతకు సరైన మార్గదర్శకత్వం అందించకపోతే, స్థానికులు పునరుద్ధరించలేని పరిస్థితికి చేరుకుంటారు.

### పని సంస్కృతి పునరుద్ధరణ

తెలుగు రాష్ట్రాలలో పని సంస్కృతి పునరుద్ధరణకు యువతతో పాటు, పెద్దలూ సమాజానికి స్ఫూర్తి కల్పించాలి. వృత్తిని గౌరవించడమే కాకుండా, సమాజం ఎదగడానికి తగిన కృషిని ప్రోత్సహించాలి. ప్రతి రంగంలో నైపుణ్యాలను పెంపొందించే చర్యలు చేపట్టాలి.

### స్థానికుల వెనుకబడతం

తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ప్రజలు తమ సంప్రదాయ వృత్తులను వదిలేసి, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఇది కేవలం ఆర్థికంగా కాకుండా, పని సంస్కృతిలో కూడా దిగజారుదలకు దారితీస్తోంది. ప్రత్యేకంగా యువత తమ వృత్తులపై శ్రద్ధ చూపకపోవడం, ఉచిత పథకాల ప్రభావంతో పనికి దూరంగా ఉండటం ప్రధాన సమస్యగా మారింది. ఉచిత పథకాలతో పాటు, ఉత్సాహం లేకపోవడం, సరైన శిక్షణ అందకపోవడం కూడా సమస్యను మరింత పెంచుతున్నాయి. యువత తమ జీవితంలో కృషి ముఖ్యం అనే భావనను కోల్పోతున్నారు.

### ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

ఇతర రాష్ట్రాల కూలీలు పెద్ద సంఖ్యలో పనులు చేపట్టడం వల్ల, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది. వారు సంపాదించిన డబ్బును తమ స్వస్థలాలకు తరలించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలో సరిపడినంత వృద్ధి ఉండడం లేదు.ఇకపై తెలుగు ప్రజలు వృత్తులపై శ్రద్ధ పెట్టకపోతే, ఇది పెద్ద ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యువతకు సరైన మార్గదర్శకత్వం అందించకపోతే, స్థానికులు పునరుద్ధరించలేని పరిస్థితికి చేరుకుంటారు.

### భవిష్యత్తు సవాళ్లు

ఈ మార్పుల కోసం తెలుగు రాష్ట్రాలు ప్రయత్నాలు చేయకపోతే, భవిష్యత్తులో ఈ ప్రాంతాలు ఇతర రాష్ట్రాల ఆధీనంలోకి పూర్తిగా వెళ్లిపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమాజం యొక్క ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి, పని చేసే అలవాటును ప్రోత్సహిస్తేనే భవిష్యత్తు సురక్షితం. ఈ మార్పులు ఇప్పుడు తీసుకోవాలి, లేకపోతే భవిష్యత్తు తరాలకు ఇది పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉంది.

# చెడు వ్యసనాలతో జీవితం దుర్భరం

## సరదాగా ప్రారంభమై సర్వనాశనం చేస్తున్నాయి..



**సత్తుపల్లి, డిసెంబర్ 19: మహా:** చెడు వ్యసనాలు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత పక్కదారి పట్టిస్తాయని మహిళ శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ ప్రేమ్ లీనా అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లి మిరాకిల్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, విశ్వశాంతి స్కూలు, టాలెంట్ స్కూల్ లలో "చిన్నారులతో ముచ్చట్లు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలపై అవగాహన కల్పించారు. ప్రముఖంగా ఆడపిల్లల్లో శరీర మార్పులతో పాటు మానసిక ఎదుగుదల పెంపొందించేలా మంచి స్పర్శ-చెడు స్పర్శ అంశంపై తాము ఎలా వ్యవహరించాలి?. ఎదుటివారి దుర్బుద్ధిని గ్రహించే విషయంపై తర్ఫీదు ఇచ్చారు. మారకద్రవ్యాల వినియోగం వలన అనర్థాలను వివరించారు. ఇంటర్నెట్లో అశ్లీల దృశ్యాలపై పిల్లలు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. మితిమీరిన సెల్ ఫోన్ వినియోగం వలన కలుగుతున్న అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి అనిత, ఆయా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఎంపీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం సిటి, డిసెంబర్ 19:మహా:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులు శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయనున్నారు.ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ వద్ద గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకోవడంలో భాగంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఈ సహాయం అందిస్తున్నారు.

## అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ



**ఖమ్మం సిటి, డిసెంబరు 19, మహా:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో, ఖమ్మం సంజీవ రెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ రావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరభద్రమ్, సేవాదళ్ అధ్యక్షుడు గౌస్, భూక్యా సురేష్ నాయక్, కార్పొరేటర్లు, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, రామయ్య పాల్గొన్నారు.

## మొగిలయ్య మృతి పట్ల నామ సంతాపం

**ఖమ్మం సిటి, డిసెంబరు 19, మహా:** వరంగల్ జిల్లా దుగ్గొండి వాసి, జానపద కళాకారుడు మొగిలయ్య మృతికి బిఆర్ఎస్ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేసారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య గురువారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. "బలగం" సినిమాలో మొగిలయ్య తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయటంతో పాటు జానపద కళారంగానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు.

# కంది పంటలో తామర బెడద

## పరిశీలనలో కీలక సూచనలు



**మధిర, డిసెంబరు 19, మహా:** మధిర మండలంలో కంది పంటలను నష్టపరుస్తున్న నల్లతామర పురుగుల బెడద గురించి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాధాన్యంగా పరిశీలన చేపట్టింది. ప్రధాన శాస్త్రవేత్త డా. కె. రుక్మిణి దేవి , శాస్త్రవేత్త శ్రీమతి కె. నాగస్వాతి ఇటీవల మధిర మండలంలోని బుచ్చిరెడ్డి పాలెం, బనిగండ్లపాడు, సిరిపురం గ్రామాలను సందర్శించారు. పంటల్లో పూత మాడిపోవడం, రాలిపోవడం వంటి సమస్యలను పరిశీలించి, నివారణ చర్యల కోసం రైతులకు తగిన సూచనలు అందించారు.

### నల్లతామర పురుగుల ప్రభావం

కంది పంటల్లో పూత రాలిపోవడానికి నల్లతామర పురుగులు ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ పురుగులు పూతలోని రసాన్ని పీల్చి పూతను మాడిపోయేలా చేస్తాయి. పంటలకు ఇదే ప్రధాన బెడద అని గ్రామ రైతులు తెలిపారు. సమస్యను త్వరగా గుర్తించకపోవడం వల్ల పంటను నష్టపోతున్నట్లు శాస్త్రవేత్తలు వివరించారు.

### నివారణ చర్యలు

నల్లతామర పురుగుల ప్రభావాన్ని తగ్గించడానికి, రైతులు పంటల్లో నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పూతల వద్ద పురుగుల ప్రభావం కనిపించిన వెంటనే ఫిప్రొనిల్ 1 మిలీ లేదా స్పైనోసాడ్ 0.3 మిలీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని నిపుణులు తెలిపారు. కాయలపై గంద్రలు చేయడంలో శనగపచ్చ పురుగులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇవి కాయల గింజలను తినివేసి పంటను నాశనం చేస్తాయి. దీని నివారణకు సోవాల్యూరాన్ 0.1 మిలీ, ఫ్లూబెండమైడ్ 0.2 మిలీ లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మిలీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పిండె దశలో పంటకు తగిన విధంగా పోషకాలు అందించడానికి 19-19-19 ఫెర్టిలైజర్ 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లేదా మట్టికే 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని నిపుణులు సూచించారు.

### నీటి నిర్వహణలో జాగ్రత్తలు

కంది పంట నిండుగా పూత దశలోకి వచ్చినప్పుడు నీటి తడిని సరిగా సమన్వయం చేసుకోవడం అవసరం. పూత దశలో తడిని ఎక్కువగా ఇవ్వడం వల్ల పూత రాలిపోయే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. కాయల దశలో తడి సరఫరా చేస్తే, పంట దిగుబడులు మెరుగుపడతాయని వివరించారు.

### రైతులకు సూచనలు

ఈ పర్యటనలో శాస్త్రవేత్తలు రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పంటల్లో నష్టాలను తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, తగిన పిచికారీలను సమయానుకూలంగా అమలు చేయడం వంటి చర్యల ద్వారా సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రైతులందరూ ఈ సూచనలు పాటించి, పంటలను రక్షించుకోవాలని, పంట దిగుబడులను మెరుగుపరచాలని శాస్త్రవేత్తలు కోరారు. వ్యవసాయ పరిశోధన స్థానం ఈ పరిశీలనకు తమ పూర్తి మద్దతు అందించిందని తెలియజేశారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**ఖమ్మం సిటి , డిసెంబరు 19, మహా:** కేంద్ర మంత్రి అమీషా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తమైంది.టీఎంహెచ్డీ నాయకుడు కొరివల్లి శ్రీనివాస్ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వెంటనే అమీషా రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము" అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ నాయకులు గద్దల చంద్రయ్య మాదిగ, సగ్గుర్తి కోటేశ్వరరావు మాదిగ, కనకపుడి వీరస్వామి మాదిగ, బొడ్డు వెంకయ్య బాబు మాదిగ, మాదిగ మహిళ రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల, మాదిగ విద్యార్థి విభాగం జిల్లా



అధ్యక్షుడు కొండపల్లి మధు మాదిగ, నంద్రు వెంకన్న మాదిగ, గురుమూర్తి మాదిగ, సుమన్ మాదిగ పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
20-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ

- భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు డిపిఆర్ తయారు చేయాలి
- ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లకు ధీటుగా భక్త రామదాసు కళా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలి
- భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, డిసెంబర్ 19:** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరణ చేసేందుకు డిపిఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళా క్షేత్రంలో చేపట్టిన ప్రూఫ్ లీకేజీ, మరమ్మత్తు పనులు, ఎంట్రీ కలర్ వాష్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళలకు,కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కు ధీటుగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగుపర్చడం, డయాస్ ఏర్పాటు, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు వంటి వివిధ అంశాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఆర్కిటెక్చర్ ను పిలిపించి డిజైన్ మోడల్ రూపొందించి డిపిఆర్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, డిప్యూటీ ఇంజనీర్ మహేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**ఎర్రుపాలెం, డిసెంబరు 19, మహా:** జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం లో భక్తులు సమర్పించిన హుండీల లెక్కింపు గురువారం నిర్వహించబడింది. కార్యనిర్వాహణాధికారి కె. జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన లెక్కింపులో 85 రోజుల కాలానికి గాను రూ. 31లక్షల 84 వేల 525 రూపాయల ఆదాయం వచ్చినది. ఈ లెక్కింపులో దేవాదాయ శాఖ ఖమ్మం సహాయ కమిషనర్ ఎం. వీరాస్వామి పర్యవేక్షణ అందించారు. కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ ఉప్పల



శ్రీరామచంద్రమూర్తి, ఆలయ సూపరింటెండెంట్ కె. విజయకుమారి, ఆలయ అర్చకులు, సిబ్బంది, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో అండ్ మోటార్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం సిటి, డిసెంబరు 19, మహా:** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ రాష్ట్ర మహాసభల రెండో వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డున నిర్వహించబడింది. ఈనెల 22న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీనివాస్ మాట్లాడుతూ మోటార్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీఏ ఫీజుల పెరుగుదల, ట్రాఫిక్ చలానుల వల్ల ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అనేక ప్రైవేట్



సంస్థలు ఆటో క్యాబ్ డ్రైవర్ల ఆదాయాన్ని దోచుకుంటున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మోటార్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నగర అధ్యక్షుడు ములకలపల్లి లక్ష్మీనారాయణ, యూనియన్ నాయకులు అక్కి నాగరాజ్, గుడిసెట్టి మాధవరావు, ఎర్లపల్లి సతీష్, బి. నరేష్, మురళీకృష్ణ, ఎస్. లక్ష్మయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిఎం

**సత్తుపల్లి, డిసెంబర్ 19: మహా:** సత్తుపల్లి పట్టణ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 20 వ తేదీ శుక్రవారం సాయంత్రం 3-4 గంటల సమయం పాటు డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు సంస్థకు ఇవ్వవలసిన సూచనలు 9959225962 కు ఫోన్ చేసి డిపో మేనేజర్ తో మాట్లాడవచ్చునని తెలిపారు. ఈ సదా అవకాశాన్ని



ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## గురుకులంలో డిజిటల్ తరగతుల ప్రారంభం

**ఖమ్మం సిటి , డిసెంబర్ 19, మహా:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టుతూ, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల ఖమ్మం బాలికలు-1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ప్రత్యేక సహకారం అందించింది.రాపర్తి నగర్ 1వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ కళాశాలలో ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడంపై విద్యార్థులు, టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలోకి అందించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్ , 1వ డివిజన్



కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, అనంత రాములు , కళాశాల టీచింగ్ నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వార్డు ఆఫీసర్లు

**ఖమ్మం సిటి, డిసెంబరు 19, మహా:** గ్రూప్-4 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఖమ్మం కార్పొరేషన్‌కు వార్డ్ ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులు విధుల్లో చేరారు. 43 వార్డ్ ఆఫీసర్లు, ముగ్గురు జూనియర్ అకౌంటెంట్స్‌ను కార్పొరేషన్‌కు కేటాయించారు.గురువారం 15 మంది వార్డ్ ఆఫీసర్లు, ఒక జూనియర్ అకౌంటెంట్ విధుల్లో చేరి కమిషనర్ అభిలాష్ అగస్త్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా నియమితులైన వారిని కమిషనర్ స్వాగతించి, ప్రజల అవసరాలపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. నగర ప్రగతిలో వార్డ్ ఆఫీసర్లకు ప్రధాన బాధ్యతలు ఉంటాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి ఖమ్మం కార్పొరేషన్ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా నూతన సిబ్బంది తమ పాత్రను నిబద్ధతతో నిర్వహించాలన్నారు.

# టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**కొత్తగూడెం, డిసెంబర్ 20, మహా:** ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి తార్నాక) లో టెక్నీషియన్ పోస్ట్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జి. రమేష్ గురువారం ప్రకటన లో తెలిపారు. ఈ పోస్ట్ లకు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఇన్స్టుమెంట్ మెకానిక్, కెమికల్ ల్యాబ్ అసిస్టెంట్, రెఫ్రిజిరేషన్ %డ% ఎయిర్ కండీషనర్, మెకానిక్ మోటార్ వెహికల్, డ్రాఫ్ట్స్ మాన్ సివిల్ పాస్ అయినా విద్యార్థులు అందరూ అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 26వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇతర వివలారకు ఐటిఐ అప్రెంటిస్ సెక్షన్ (9494140280) సంప్రదించవలసిందిగా సూచించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి




**మణుగూరు, డిసెంబర్ 19, మహా :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.కె వహీద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులతో పాటు యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడంతో విద్యారంగం కుంటు పడుతుందన్నారు. విద్యాసంస్థను నిర్లక్ష్యం చేసేలా ప్రభుత్వం అడుగులు వేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, లేకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జస్వంత్, వినయ్ కుమార్, కిషోర్ కుమార్, ఎస్.కె షాకీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి: కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19, మహా:** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరం లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ కాశయ్య, నేషనల్ హైవేస్ ఈ ఈ యుగంధర్, జిల్లా వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలి



**ఖమ్మం అర్బన్ , డిసెంబర్ 19, మహా:** ఖమ్మం నగరంలోని అల్లీపురం, కొత్తగూడెం డివిజన్లలో రోడ్డు వెడల్పు పనుల పేరుతో పేద మధ్యతరగతి ప్రజల ఇండ్లు తొలగించడంపై సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, నగర కార్యదర్శి షేక్ జానిమియా, రోడ్డు విస్తరణ కారణంగా ఇండ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించారు. బాగం హేమంతరావు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా ఇక్కడ నివాసముంటున్న పేద ప్రజలు ఇండ్లు, షాపులు కోల్పోయారని పేర్కొన్నారు. రహదారి విస్తరణను సిపిఐ వ్యతిరేకించదని, కానీ బాధితులకు తగిన నష్టపరిహారం అందించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సుమారు 40 కుటుంబాలు తాము నివసించే ఇండ్లు కోల్పోతున్నాయని, వారికి వేరే ప్రత్యామ్నాయం లేదని హేమంతరావు తెలిపారు. వీరి సమస్యను స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రతానపు రామనాథం, రావుల హనుమంతరావు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గడ్డం నాగేశ్వరరావు, మాల కొండయ్య, షేక్ పకీర్, బుడిగ వెంకన్న, కర్రి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్టు నరికిన యజమానులపై జరిమానా

## చెట్లను నరికితే కఠిన చర్యలు.. మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య



**ఖమ్మం సిటి, డిసెంబర్ 19:మహా:** పర్యావరణ పరిరక్షణ చర్యలలో భాగంగా, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ 49లో చెట్టు నరికిన యజమానిపై మున్సిపల్ అధికారులు రూ.10,000 జరిమానా విధించారు. 12వ డివిజన్ పర్ణశాల ఆపోజిట్ ప్రాంతంలో ఐదేళ్లుగా ఉన్న పోగడ చెట్టును తొలగించిన శ్రీ భవాని ప్లైవుడ్ , హార్డ్వేర్ దుకాణానికి మున్సిపల్ అధికారులు రూ.5000 జరిమానా విధించారు. మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక పేర్కొన్న ప్రకారం, చెట్లను నరికడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. ఈ చర్యలను నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. కార్పొరేషన్ సిబ్బంది మొక్కలను నాటడం, వాటికి నీళ్లు పెట్టడం, సంరక్షించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములుగా ఉండాలని కోరారు. చెట్లను నరికకూడదని, గడ్డిని రక్షించడంలో సహకరించాలని, చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. మొక్కలు పెరిగి చెట్లుగా మారడానికి ఏళ్ల సమయం పడుతుందని, ఆ సమయంలో మున్సిపల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, సానిటరీ సూపర్వైజర్ భీమయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలలో కొణిజర్ల మండలంకు గోల్డ్ మెడల్



**కొణిజర్ల, డిసెంబరు19, మహా:** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ త్రైయాతిలిన్ అండర్ 14 విభాగంలో (పరుగు పందెం 60 మీటర్స్ , 600 మీటర్స్ లాంగ్ జంప్) లలో కొణిజర్ల మండలం పెద్ద మునగాలకు చెందిన వేములకొండ రమేష్ కుమారుడు వేములకొండ చరణ్ గౌడ్ మొదటి బహుమతి గోల్డ్ మెడలను, అదేవిధంగా కిడ్ జావలిన్ లో ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించి అథ్లెటిక్స్ విభాగంలో ప్రతిభ కనపరిచి అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు వేములకొండ చరణ్ గౌడ్, ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ అకాడమీలో ఎండి గౌస్ సమక్షంలో శిక్షణ పొందుతున్నాడు ఖమ్మం రోటరీ నగర్ సెంచరి హై స్కూల్ నందు విద్యను అభ్యసించుచున్నాడు ఈ బహుమతులను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శర్మ , డి వై ఎస్ ఓ సునీల్ కుమార్ రెడ్డి , అథ్లెటిక్స్ కోచ్ ఎండి గౌస్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండి షఫీ, సింగరాయపాలెం పిఈటీ ఏ న్ వెంకటేశ్వర్లు ల చేతులు మీదుగా ప్రశంస పత్రములు మెడల్స్ ను అందుకున్నాడు గురువారం కొనిజర్ల తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు అభినందించారు.

# రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణా చర్యలు చేపట్టాలి

## నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19, మహా:** ఎస్పీ రోహిత్ రాజు గురువారం జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ నాయకులు

**నేలకొండపల్లి, డిసెంబర్ 19 మహా:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్అ పై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని డిమాండ్ చేశారు. హైద్రాబాద్ లోని ట్యాంక్బండ వద్ద ఆందోళన చేస్తున్న అంజిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా పై మండిపడ్డారు. కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు, మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, మాలమహానాడు పాలేరు డివిజన్ నాయకులు బట్టపోతుల ప్రకాషం, తెలగమళ్ల నరేష్ షా వ్యాఖ్యలను తీవ్రంగా బండించారు.

## సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలి



**ఖమ్మం సిటి, డిసెంబరు 19, మహా:** విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ అన్నారు. పుట్టకోట రోడ్లోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్లో గురువారం ఐపీఎస్ అధికారి జె.డి. లక్ష్మీనారాయణ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని, వివేకానంద మరియు అబ్దుల్ కలాం వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సి.వి. రామన్, న్యూటన్ వంటి శాస్త్రవేత్తల ఆలోచనాశైలిని అలవరుచుకోవాలన్నారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి

### ఎన్ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు నవీన్

**బోనకల్,డిసెంబర్ 19,మహా:** రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి డా"బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఎన్ ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు నవీన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ అధించిన రిజర్వేషన్ ఫలాలను పొంది ,అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు తో నేడు కేంద్ర హెూమ్ శాఖ మంత్రి గా పదవి స్వీకరించి.ఆ మహానీయున్ని పార్లమెంట్ సాక్షిగా కించ పరుస్తూ మాట్లాడటం సరి కాదని,తక్షణమే అమిత్ షా క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని ఎన్ ఎస్ యుఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు నవీన్ డిమాండ్ చేశారు. ఈమధ్య అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఫ్యాషన్ గా మారింది వాళ్లు అన్నిసార్లు అలా అనడం కంటే దేవుడి పేరును స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుంది అని అమిత్ షా వ్యాఖ్యానించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని ప్రపంచ దేశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయులు ఆయన్ని చులకన గా మాట్లాడితే అంబేద్కర్ వాదులు, దేశ ప్రజలు సహించ బోరు అని నవీన్ అన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే శర వేగంగా పూర్తి చేయాలి



**నేలకొండపల్లి, డిసెంబర్ 19 మహా:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం సర్వే ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు గ్రామాలలో సర్వే లో పాల్గొని స్వయంగా లబ్దిదారుల తో మాట్లాడారు...సర్వేలోని అంశాల ను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు స్వయంగా తీసి సిబ్బంది కి సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే ను సకాలంలో పూర్తీ చేసి ఆదర్శంగా నిలవాలనిపేర్కొన్నారు. అదే విధంగా గ్రామాలలో పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి



**ఖమ్మం, డిసెంబర్- 19, మహా:** పరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్డ్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు పాఠాలు చెప్పించండి

**కామేపల్లి డిసెంబర్ 19(మహా )** గత తొమ్మిది రోజులుగా మాకు పాటలు బోధించేవారు లేరు మా పంతులమ్మలు మాకు కావాలి మాకు విద్యా బోధన జరగాలి అని గురువారం కామేపల్లి మండల పరిధిలోని పాత లింగాల కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థునులు నిరసన తెలిపారు పాఠశాల ఉపాధ్యాయునులు ఉద్యోగాలు పర్మిట్ చేయమని కోరుతూ గత తొమ్మిది రోజులుగా జిల్లా కేంద్రము కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల గోస కస్తూర్బా పాఠశాల విద్యార్థుల పాలిట శాపంగా మారింది అనేక సంవత్సరాలుగా తక్కువ జీతభత్యంతో పని చేస్తున్నామని రాజ్యాంగబద్ధంగా పనికి వేతనం విధానంతో తమ శ్రమకు తగ్గ ఫలితం తో వేతనాలు పెంచాలని గత తొమ్మిది రోజులుగా సమ్మె సైరన్ మోగించి పాఠశాలకు ఉపాధ్యాయునులు బోధించడానికి రావడం లేదు సిలబస్ ముగించడానికి రోజులు ముందు పడుతున్నాయి కామన్ ఎగ్జామ్స్ రోజులు దగ్గరకు వస్తున్నాయి పదవ తరగతి విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్లదీస్తా ఉన్నారు మా బడికి పాఠాలు బోధించడానికి మా ఉపాధ్యాయునులను పంపించండి కోరుతూ విద్యార్థులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు జిల్లా కలెక్టర్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి సమస్య పరిష్కారం చూపేలా విద్యార్థుల భవిష్యత్తు కాపాడేలా చూడాలని పాఠశాల విద్యార్థులు కోరుతున్నారు

